## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell:9247819181,
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల | గురువారం 20 జూన్ 2024 | పేజీలు : 4 వేల : రూ.2


## జమ్మికుంటలో రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు..


**జమ్మికుంట ,జూన్ 19 (మనవార్త ప్రతినిధి )**
రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ సజ్జు ఆద్వర్యంలో వేడుకల ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపటి తరాల మార్గదర్శకులు, భారత దేశాన్ని భావి తరాలవైపు నడిపించే ప్రజా నాయకుడు, జన హృదయనేత,భావి భారత ప్రధాని, మాజీ ఏఐసీసీ అధ్యక్షులు, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ మనుమడు, భారత్ జోడో మరియు భారత్ న్యాయ్ యాత్ర ద్వారా దేశంలో గల ప్రతి ఒక్కరికీ మార్గదర్శిగా, మృదు స్వభావి, సౌమ్యుడు అని కొనియాడారు. కేక్ కట్ చేసి పండ్లు, స్వీట్ల పంపిణీ కార్యక్రమంతోపాటు స్పందన బ్లడ్ బ్యాంక్ నందు 10 రాహుల్ గాంధీ అభిమానులు రక్తం దానం చేసి వారి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సుంకరి రమేష్, ఎర్రబెల్లి రాజేశ్వరరావు, గూడెపు సారంగపాణి, దొడ్డే నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కించిత్ నిర్లక్ష్యం వున్నా సహించొద్దు



న్యూఢిల్లీ **మన వార్త** : నీట్ కుంభకోణంపై సుప్రీం కోర్టు మరోసారి సీరియస్ అయింది. నిర్లక్ష్యం .001శాతం ఉన్నా అందుకుబాధ్యులైనవారిని వదలకూడదని చెప్పింది.ఈ మొత్తం వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరపాలని సుప్రీంకోర్టు కేంద్రప్రభుత్వాన్ని, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఏ)ని ఆదేశించింది. ఈ కుంభకోణానికి వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లన్నింటినీ కలిపి జులై 8న విచారించనున్నట్లు సుప్రీం వెకేషన్ బెంచ్ ఇదివరకే తెలిపింది. నీట్ స్కాంపై దేశవ్యాపితంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు పెద్దయెత్తున ఆందోళనలకు దిగుతుండడం, ఇంతవరకు అక్రమాలే జరగలేదని బుకాయిస్తూ వచ్చిన మోడీ ప్రభుత్వం ఇప్పుడు అక్రమాలు జరిగిన మాట నిజమే కానీ, అవి చాలా చిన్నవి అంటూ మసిపూసి మారేడుకాయ చేసేందుకు యత్నిస్తున్న తరుణంలో సుప్రీం చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. నీట్ పరీక్షలో కించిత్ నిర్లక్ష్యం ఉన్నా సహించరాదని సుప్రీం గట్టిగా నొక్కి చెప్పింది. ఈ విషయంలో మెతక వైఖరి ఎంతమాత్రమూ పనికిరాదని తేల్చి చెప్పింది. మంగళవారం నాడు జస్టిస్ ఎస్.వి.భట్టి ఎన్‌టిఎ తరపు న్యాయవాదులనుద్దేశించి ఇలా అన్నారు.. "మీరు (ఎన్‌టిఎ) స్పష్టమైన, ధృఢమైన వైఖరి తీసుకోవాలి. ఒకవేళ ఎక్కడన్నా తప్పు జరిగితే జరిగిందని మీరు ఒప్పుకోండి. మేం చర్యలు తీసుకుంటాం. కనీసం అప్పుడైనా మీ పనితీరు పట్ల విశ్వాసం కలుగుతుంది" అని చెప్పారు. 'వ్యవస్థను మోసం చేసి ఒక వ్యక్తి డాక్టర్ అయ్యాడనుకుందాం. ఏమవుతుంది. సమాజానికి చేటు జరుగుతుంది.' అని జస్టిస్ భట్టి వ్యాఖ్యానించారు. నీట్ పరీక్షల కోసం నిజాయితీగా లక్షలాదిమంది పిల్లలు సిద్ధమవుతూ వుంటారని, ఇలా మోసాలు జరిగితే వారి కృషి, ఆశలన్నీ భగమవుతాయని అన్నారు. ఈ పరీక్ష కోసం పిల్లలు ఎంతలా కఠోర శ్రమ చేస్తారో మనందరికీ తెలుసునని అన్నారు.

## తెలంగాణలో కొత్త విద్యుత్ పాలసీ..
## ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క...




హైదరాబాద్ **మన వార్త** : రాష్ట్ర ప్రభుత్వం త్వరలో కొత్త విద్యుత్ పాలసీని ప్రవేశపెట్టనుందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. రాబోయే రోజుల్లో పరిశ్రమలకు ఎలాంటి ఇబ్బంది ఉండదని అన్నారు. ఇవాళ హైదరాబాద్ లో నిర్వహించిన రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్యాంకర్లకు పాజిటివ్ దృక్పథం లేకపోతే ఏ రాష్ట్రం కూడా అభివృద్ధి చెందదని అన్నారు. నిరుపేదలకు, మధ్యతరగతి ప్రజలకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకర్లు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రీజినల్ రింగ్ రోడ్డు రాకతో తెలంగాణ రూపు రేఖలు మారిపోతాయని చెప్పారు. వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధితో తెలంగాణ.. దేశంతో పోటీ పడనుందని అన్నారు. అప్పులు చేసి సంపద సృష్టిస్తామని, దానికి సంక్షేమ పథకాలకు ఖర్చు చేస్తామని భట్టి విక్రమార్క వెల్లడించారు. వ్యవసాయం, ఫార్మా, స్థిరాస్తి రంగాలకు త్వరితగతిన రుణాలు ఇవ్వాలని బ్యాంకర్లను ఆయన కోరారు. వ్యవసాయ రంగానికే రాష్ట్ర ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. వ్యాపార రంగం అభివృద్ధిలో బ్యాంకులది కీలక పాత్ర అని అన్నరు. బ్యాంకులు ప్రాధాన్యత రంగాలకు ఇచ్చే రుణ పరిమితిని సాధించడం సంతోషకరమన్నారు.దేశంలో తెలంగాణ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రమని అన్నారు. వ్యవసాయాధారిత పరిశ్రమలు, సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ పార్కుల అభివృద్ధికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అర్బన్, సెమీ అర్బన్, గ్రామీణ ప్రాంతాలను క్లస్టర్లుగా విభజించి అభివృద్ధి చేస్తామన్నారు. ధాన్యం, మొక్కజొన్న పంట ఉత్పత్తులకు డిమాండ్ రాబోతుందన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు ప్రాధాన్యమిస్తామని విక్రమార్క వివరించారు.



మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## మెరికాలో కాల్పులు..
## భారత సంతతి మహిళ మృతి



**మన వార్త** అమెరికా న్యూజెర్సీలోని మిడిల్‌సెక్స్ కౌంటీలో ఓ దుండగుడు జరిపిన కాల్పుల్లో భారత సంతతి మహిళ మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ నెల 14న ఈ ఘటన జరగగా తాజాగా పోలీసులు వివరాలు వెల్లడించారు. న్యూజెర్సీ రాష్ట్రంలోని మిడిల్ సెక్స్ కౌంటీలో ఇద్దరు మహిళలపై ఓ యువకుడు కాల్పులు జరిపాడు. దీంతో వారిద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని బాధితులిద్దరినీ ఆస్పత్రికి తరలించారు. ఈ క్రమంలోనే పరిస్థితి విషమించి జస్వీత్ కౌర్(29) అనే మహిళ ప్రాణాలు కోల్పోగా..ఆమె సోదరి గగన్ దీప్ కౌర్ పరిస్థితి విషమంగా ఉంది. ఘటన అనంతరం నిందితుడు గౌరవ్ గిల్‌ను పోలీసులు అరెస్టు చేశారు.కాగా, హత్యకు గురైన జస్వీత్ కౌర్, గాయపడిన గగన్ దీప్ కౌర్‌లు భారత్‌లోని పంజాబ్‌కు చెందిన వారు. వీరిద్దరూ ఐదేళ్ల క్రితం అమెరికా వెళ్లారు. జస్వీత్ కౌర్ భర్తతో నివాసముంటూ అమెజాన్‌లో పనిచేస్తోంది. మరోవైపు నిందితుడు కూడా పంజాబ్ రాష్ట్రానికి చెందిన వ్యక్తి కావడం గమనార్హం. గగన్ దీప్ కౌర్, నిందితుడికి ఇండియాలోనే పరిచయం ఉన్నట్టు సమాచారం. అయితే కాల్పులు జరపడానికి గల కారణాలు తెలియరాలేదు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు న్యూ జెర్సీ పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై న్యూయార్క్‌లోని భారత కాన్సులేట్ కార్యాలయం స్పందించింది. 'న్యూజెర్సీలోని కార్టరేట్ రూజ్‌వెల్ట్ ఏవ్‌లో జరిగిన కాల్పుల్లో జస్వీర్ కౌర్ మరణించడం, గగన్‌దీప్ కౌర్‌కి తీవ్ర గాయాలు కావడం గురించి తెలుసుకుని చాలా బాధపడ్డాం. జస్వీత్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాం. కేసును సమగ్రంగా విచారించడానికి న్యూయార్క్ పోలీసులతో టచ్ లో ఉన్నాం' అని ఎక్స్ లో పోస్ట్ చేసింది.

## డిప్యూటీ సీఎం హోదాలో పవన్ కళ్యాణ్ తొలి సంతకం...



**మన వార్త** జనసేన అధినేత, పిఠాపురం నియోజకవర్గం ఎమ్మెల్యే కొణిదల పవన్ కల్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు.విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక పూజలు అనంతరం బాధ్యతలు చేపట్టారు. ఉపముఖ్యమంత్రి హోదాలో ఉన్న పవన్.. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్ డబ్ల్యూఎస్, పర్యావరణ, శాస్త్రసాంకేతిక, అటవీశాఖల మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. తొలుత ఛాంబర్ లో పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి.. పవన్ కల్యాణ్ కు ఆశీర్వచనాలు అందించారు. డిప్యూటీ సీఎంగా బాధ్యతలు స్వీకరించిన పవన్ కు జనసేన మంత్రులు, ఎమ్మెల్యేలు, పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు.పవన్ కల్యాణ్ ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత రెండు ఫైళ్లపై సంతకాలు చేశారు. ఉపాధి హామీ పథకాన్ని ఉద్యాన వన సంబంధిత పనులకు అనుసంధానించి నిధులు మంజూరుపై మొదటి సంతకం చేశారు. గిరిజన గ్రామాల్లో పంచాయతీ భవనాలు నిర్మాణానికి రెండవ సంతకం చేశారు.

## ఈ టీ తాగారంటే రోగనిరోధక శక్తి అమాంతం పెరుగుతుంది?



**మన వార్త** లెమన్ గ్రాస్ టీ ఆరోగ్యానికి చాలా మంచిది. ఇది మన రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. అలాగే గుండె జబ్బులు రాకుండా కూడా నిరోధిస్తుంది. నిమ్మగడ్డితో చేసిన టీ తాగితే శరీరంలో కొవ్వు ఖచ్చితంగా కరిగి బరువు ఈజీగా తగ్గుతారు.ఇది రక్తంలో చక్కెర స్థాయిలను ఈజీగా నియంత్రణలో ఉంచుతుంది. అలాగే లెమన్ గ్రాస్ టీ క్యాన్సర్ కారకాలను నిర్మూలిస్తుంది. జీర్ణ సమస్యలు ఇంకా నిద్రలేమి సమస్యలకు కూడా చెక్ పెడుతుంది. అలాగే కిడ్నీ, ఒత్తి, తలనొప్పి సమస్యలకు నిమ్మగడ్డితో చేసిన టీ చక్కగా పనిచేస్తుంది. లెమన్ గ్రాస్ టీ తాగితే దగ్గు, జలుబు, అలర్జీ ఇంకా గొంతు సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ఇంకా అలాగే గుండె జబ్బులు, స్ట్రోక్ వంటి సమస్యలు రాకుండా అడ్డుకుంటాయి. లెమన్ గ్రాస్‌లో సిట్రల్ ఇంకా జేరేనియల్ అనే రెండు ప్రధాన పదార్థాలు ఉంటాయి. ఇవి గుండెకు ఎంతో రక్షణ కల్పిస్తాయి.ఇంకా అలాగే లెమన్ గ్రాస్ టీ ని ప్రతిరోజు తాగడం వల్ల గుండెపోటు వచ్చే అవకాశం చాలా వరకు ఈజీగా తగ్గుతుంది. అలాగే లెమన్ గ్రాస్ ఉన్న సిట్రల్ శరీరంలో క్యాన్సర్ పెరగకుండా కూడా ఈజీగా అడ్డుకుంటుంది. ఎందుకంటే ఇది ప్రభావంవంతమైన యాంటీ క్యాన్సర్ సామర్థ్యాలను కలిగి ఉంటుంది. క్యాన్సర్ తో పోరాడటానికి కూడా చాలా బాగా సాయం చేస్తుంది.ఇంకా రోగనిరోధక శక్తిని పెంచుతుంది. శరీరానికి క్యాన్సర్ కణాలతో పోరాడే శక్తిని కూడా అందిస్తుంది. ఇంకా అలాగే క్యాన్సర్ బారినపడి కీమోథెరపీ, రేడియేషన్ తీసుకుంటున్న వారు కూడా లెమన్ గ్రాన్ టీని తాగడం ఆరోగ్యానికి చాలా మంచిది.ఈ లెమన్ గ్రాస్ టీ తాగడం వల్ల అది రక్తపోటు కూడా ఈజీగా అదుపులో ఉంటుంది. ఈ లెమన్ గ్రాస్ సిస్టోలిక్ రక్తపోటులో కాస్త తగ్గుదలను ఇంకా డయాస్టోలిక్ రక్తపోటులో స్వల్ప పెరుగుదలను తీసుకురావడంలో చాలా ప్రభావంతంగా పనిచేస్తుంది. దీనివల్ల రక్తపోటు ఈజీగా నియంత్రణలో ఉంటుంది. ఇందులో పొటాషియం ఎక్కువగా ఉండటం వల్ల రక్తపోటు కూడా తగ్గుతుంది. మూత్ర ఉత్పత్తిని కూడా పెంచుతుంది.

## అతి తీవ్రమైన వేడి గాలులు..
### హజ్ యాత్రలో 550 మంది మృతి



ప్రపంచంలోని వివిధ దేశాల్లో ఉన్న ముస్లిం మతస్తులకు సౌదీ అరేబియాలో ఉన్న హజ్ అత్యంత పవిత్ర ప్రాంతం.ఇక్కడికి ముస్లింలు తమ జీవితంలో ఒక్కసారైన వెళ్లాలనే కోరికతో ఉంటారు. ఈ క్రమంలోనే ఈ సంవత్సరం హజ్ యాత్ర ప్రారంభం అయినప్పటి నుంచి ఇప్పటి వరకు వందల సంఖ్యలో యాత్రికులు మృత్యువాత పడుతున్నారు. ముఖ్యంగా సౌదీ పూర్తిగా ఎడారి ప్రాంతం కావడంతో సగటు ఉష్ణోగ్రతలు 50 డిగ్రీలు నమోదవుతున్నాయి. ఈ క్రమంలోనే అధిక వేడిని తట్టుకోలేక పోయిన వివిధ ప్రాంతాలకు చెందిన 550 మందికి పైగా హజ్ యాత్రికులు మృత్యువాత పడ్డారు. వారిలో అత్యధికంగా ఈజిప్షియన్ల 232 మంది ఉండగా.. 60 మంది జోర్డానియన్లు కూడా మృతి చెందారు.

## కేంద్ర మంత్రి హోదాలో తొలిసారి
### కరీంనగర్‌లో అడుగుపెట్టిన బండి సంజయ్..



**మన వార్త** కేంద్ర మంత్రి హోదాలో తొలిసారి కరీంనగర్‌లో అడుగుపెట్టారు బండి సంజయ్ కరీంనగర్ గడ్డకు కమాన్ వద్ద ప్రణమిల్లి సాష్టాంగ నమస్కారం చేశారు.తనను ఎంపీగా గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. బండి సంజయ్ సాష్టాంగ నమస్కారం చేయడంతో బీజేపీ శ్రేణుల కేరింతలు కొట్టారు. జై మోదీ జై జై బండి సంజయ్,జై తెలంగాణ, భారతమాతాకీ జై అంటూ నినాదాలు చేస్తూ ముందుకు సాగుతున్నారు కాషాయ శ్రేణులు.

## సీసీ కెమరాలను పట్టణ పోలీస్ స్టేషన్ లో ప్రారంభించిన ఎమ్మెల్యే, ఎస్పీ..



**వేములవాడ, జూన్ 19 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
వేములవాడ పట్టణం లో నూతనంగా ఏర్పాటు చేసిన 45 సీసీ కెమరాలను పట్టణ పోలీస్ స్టేషన్ లో ప్రారంభించిన ప్రభుత్వ విప్, ఎంఎల్ఏ ఆది శ్రీనివాస్, ఎస్పీ అఖిల్ మహాజన్ వేములవాడ డిఎస్పీ నాగేంద్ర చారి, రాజన్న ఆలయ ఈఈ , ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడిన వారికి కౌన్సెలింగ్ నిర్వహించిన జిల్లా ఎస్పీ..



**వేములవాడ, జూన్ 19 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో గత వారం రోజులుగా నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లో భాగంగా జిల్లా వ్యాప్తంగా వాహనాలు నడుపుతూ పట్టుపడిన మైనర్లకు, వారి తల్లిదండ్రులకు, వాహనాల యజమానులకు సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ లో జిల్లా ఎస్పీ అఖిక్ మహాజన్ ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ నిర్వహించారు.

## రుద్రంగి మండల కేంద్రంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**చందుర్తి మండల్, జూన్ 19 (మన వార్త ప్రతినిధి ముఖేష్):**
రుద్రంగి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు సామ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రోజున రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక ఇందిరా చౌక్లో పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పటికైనా అధికారంలోకి వస్తుందన్నారు. రాహుల్ గాంధీ భావి భారత ప్రధాని అవుతారని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్..



**వేములవాడ, జూన్ 19 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
వేములవాడ పట్టణంలోని రాజన్న ఆలయం ముందు కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే శ్రీనివాస్ హాజరై కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజన్న ఆశీస్సులతో పాటు ప్రజల ఆశీర్వాదంతో మరింత ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## జర్నలిస్ట్ లకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి




**కమలాపూర్ జూన్ 19(మనవార్త ప్రతినిధి కళ్యాణ్)**
ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారదిలా ఉండే జర్నలిస్ట్ ల యొక్క సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కమలాపూర్ తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ గౌరవ అధ్యక్షులు డా,మౌటం కుమారస్వామి అన్నారు. కమలాపూర్ మండలంలోని స్థానిక టీజేయు ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశంలో కుమారస్వామి మాట్లాడుతూ మాట్లాడుతూ కమలాపూర్ మండలంలో ఉన్న తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ సభ్యులకి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉండి ప్రభుత్వం నుండి రావలసిన అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆయన అన్నారు. మరియు ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం కోసం పనిచేసే జర్నలిస్టులని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలని ఆయన అన్నారు. జర్నలిస్టులకు రావాల్సిన ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం మరియు అధికారులు వర్కింగ్ జర్నలిస్టులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం తెలంగాణ జర్నలిస్టు యూనియన్ కమలాపూర్ మండల గౌరవ సలహాదారులుగా కోలె దామోదర్ రావుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ కమలాపూర్ మండల అధ్యక్షులు పెర్క రమాకాంత్, ప్రధాన కార్యదర్శి పెండెం రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శి జూపాక విక్రం , గౌరవ సలహాదారులు వెంగళ విజయ్ , కార్యవర్గ సభ్యులు కిన్నెర వేణు , ఎండి సంధాని , పుల్ల రాజేష్,పుల్ల సందీప్, ఎర్రం రంజిత్, పెరుక కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకే “కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం..



**వేములవాడ, జూన్ 19 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
వేములవాడ డిఎస్పీ నాగేంద్రచారి.నియంత్రణనే లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుంది అని అందులో భాగంగానే జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశానుసారం ఈ రోజున ఉదయం రుద్రంగి పోలీస్ స్టేషన్ పరిధిలోని నేవురిపాలెం గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగిందని డిఎస్పీ అన్నారు. ప్రజల రక్షణ గురించి ప్రజలలో భద్రతాభావం సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి మరియు ప్రజల యొక్క సమస్యలు నేరుగా తెలుసుకొనే అవకాశం ఉ ంటుందని ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో ఎలాంటి పేపర్లు లేని, సరైన నంబర్ ప్లేట్స్ లేని 30 ద్విచక్ర వాహనాలు, ఒక ట్రాక్టర్ సీజ్ చేయడం జరిగిందని సబంధించిన వాహన దారులకు సరైన పత్రలు చూపించి వాహనాలు తీసుకవేళ్ళవచ్చు అన్నారు.గ్రామాల్లో ఎవరైనా అనుమానస్పదంగా తిరుగుతూ వుంటే వెంటనే పోలీసుల కు ఫోన్ చేయాలని లేదా డయల్ 100 కాల్ కు ఫోన్ చేసినాచో వెంటనే చర్యలు చేపడతాం అన్నారు.గ్రామాలలో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాల లో,నేరాల నియంత్రణ లో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 ట్రోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సి.ఐ వెంకటేస్వర్లు, ఎస్.ఐ అశోక్, శ్రీకాంత్ ,పోలీస్ సిబ్బంది , డిస్ట్రిక్ట్ గార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

## యోగా ప్రయోజనాలు వెలకట్టలేనివి...




**-యోగా గురూజీ మచ్చగిరి నరహరి**
**జమ్మికుంట, జూన్19( మన వార్త ప్రతినిధి )**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణం లో నిత్య యోగ కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజు యోగ చేయడం వల్ల మనసుకు ప్రశాంతత కలుగుతుందని, అదేవిధంగా ఆరోగ్య సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుందని యోగా గురూజీ మచ్చగిరి నరహరి అన్నారు. జమ్మికుంట పట్టణంలో ప్రతిరోజు ఎలాంటి రుసుము లేకుండా ప్రజల ఆరోగ్య శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని నిత్య యోగ కార్యక్రమం జమ్మికుంటలో నిర్వహిస్తున్నామని అన్నారు. ఇప్పటివరకు సుమారు పురుషులు 30, మహిళలు 25 వరకు హాజరవుతున్నారని వారు అన్నారు. యోగా చేయాలని ఆలోచన ఉన్నవారు ఎవరైనా తమని సంప్రదించి యోగా కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా తెలిపారు.ఈకార్యక్రమంలో యోగా గురూజీ మచ్చగిరి నరహరి, యోగసాధకులు బచ్చు వీర లింగం, ఓల్లాల బాబి శెట్టి, అయిత యుగంధర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు, చిదురాల శ్రీనివాస్ పబ్బతి రాజగోపాల్, యాంసాని సురేందర్, ఆకారపు రమేష్, ముంజాల స్వామి, రాయికంటి రవీందర్, గర్రెపల్లి రమేష్, ముస్త్యాల జగదీశ్వర్, మోహనచారి, పీసీ మల్లేశం, తదితరులు పాల్గొనడం జరిగింది.

## అనారోగ్య బాధితురాలికి ఆర్థిక సహాయం



**చందుర్తి మండల్, జూన్ 19 (మన వార్త ప్రతినిధి ముఖేష్):**
చందుర్తి మండల కేంద్రనికి చెందిన పిట్టల మంజుల కు ఆర్థిక సాయం చేసేందుకు హన్మకొండ నుండి చందుర్తికి వచ్చి మంచి మనసు తో మానవత్వాన్ని చాటుకున్నారు హన్మకొండ వాసులు.... పూర్తి వివరాల్లోకి వెళితే చందుర్తి మండల కేంద్రానికి చెందిన పిట్టల మంజుల నెలరోజుల క్రితం ప్రమాదవశాత్తు బిల్డింగ్ పై నుండి పడి తీవ్ర గాయాలై రెండు కాళ్లు విరిగి మంచానికే పరిమితమైన విషయం తెలిసిందే.... రెక్కాడితే డొక్కాడని నిరుపేద కుటుంబానికి చెందిన మంజుల ఆర్థిక పరిస్థితి బాగలేక మెరుగైన వైద్యానికి డబ్బులు లేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న హనుమకొండ వాస్తవ్యులు నుగునూరి చంద్రమోహన్ వారి మిత్ర బృందం సహకారంతో బుధవారం మంజుల ను పరామర్శించి స్థానిక సీఐ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా మంజుల కుటుంబానికి రెండు నెలలు సరిపడే నిత్యవసరా సరుకులు అలాగే నెలరోజులకు సరిపడే మాత్రలు, పండ్ల తో పాటు కొంచెం నగదును బాధిత కుటుంబానికి అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు... ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులే మిన్న అన్న నానుడిని నిజం చేస్తూ రెండు జిల్లాల సరిహద్దులను దాటుక వచ్చి ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు ముందుకు వచ్చి ఎదుటి మనిషికి సహాయం చేయాలన్న గొప్ప ఆలోచన ఎంత గొప్పదో రుజువు చేశారు హన్మకొండ వాసులు... పిట్టల మంజులకు ఆర్థిక సాయం అందజేసిన నూగుూరి చంద్రమోహన్, మామిండ్ల శ్రీధర్ రెడ్డి కోదాడ గారికి వారి మిత్ర బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు... ఈ కార్యక్రమంలో ప్రముఖ సీనియర్ జర్నలిస్టు మహమ్మద్ అజీమ్,స్థానిక ఎంపీటీసీ పులి రేణుక సత్యం గౌడ్,దారం చంద్రం,పులి నారాయణ,ప్రవీణ్ రావు,మేడిశెట్టి మధు పాల్గోన్నారు.

## గజ్వేల్ పట్టణంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు




**గజ్వేల్ జూన్ 19 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. గజ్వేల్ పట్టణ శివారులోని కేసరి హనుమాన్ దేవాలయంలో రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం జన్మదిన కేకును కట్ చేసి నినాదాలు చేశారు అనంతరం మీడియాతో మాట్లాడుతూరైతు సంక్షేమం కోసం తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ వర్తించే విధంగా తమ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుంది గత ప్రభుత్వ దుబారా ఖర్చుతో రాష్ట్రం అప్పుల ఊ బిలో కులుకు పోయింది రైతు రుణమాఫీ పై బి ఆర్ ఎస్నేతలు చేస్తున్న ఆరోపణలుఅర్థరహితం విద్యుత్తు కొనుకోలపై వేసిన కమిషన్ ను బి ఆర్ ఎస్ రద్దు చేయమనడంలో ఆంతర్యం ఏమిటి తప్పు చేయకుంటే కమిషన్ ఎదుట విచారణకు హాజరు కావచ్చు కదా మాజీ సీఎం కు న్యాయవ్యవస్థపై నమ్మకం లేనట్లుంది. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి, గజ్వేల్, ములుగు ములుగు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మల్లా రెడ్డి, శ్రీనివాస్.యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మన్నే కృపానందం, %చీూఖ×% అధ్యక్షుడు రాజు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, ములుగు మాజీ ఎంపీపీ వెంకట్ రాంరెడ్డి, నాయకులు గోపాల్ రావు, %ఎష్ట్ర% వెంకట్ రాంరెడ్డి, %ఱత్బఎ% జిల్లా అధ్యక్షులు రవీందర్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు విజయ్ గజ్వేల్ రామచంద్ర రెడ్డి . అందోల్ నర్సింలు . మంద నరసింహులు .. బోయిని. పిడిచేడు రామచంద్రం గజ్వేల్ నరేందర్ రెడ్డి. మంద. చంద్ర శేఖర్ తదితరులు

## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అర్హులు అయిన ప్రతీ ఒక్కరికీ అమలు చేయాలని డిమాండ్



**గజ్వేల్ జూన్ 19 (మన వార్త ప్రతినిధి జీ మురళి)** గజ్వేల్ పట్టణంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నో మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చినాక ప్రజలను రైతుల్ని మోసం చేయడం జరిగింది అన్నారుూంగ్రెస్ నాయకులు గృహ జ్యోతి పథకం 200 యూనిట్ లో వరకు ఫ్రీ కరేంట్ అని మరియు గ్యాస్ సిలిండర్ పై 500రాయితీ అని గ్రామలలో ప్రజా పాలన పేరుతో రసీదు లు ఇచ్చి అర్హత వున్న వినియోగదారులకు కూడా ఫ్రీ కరేంట్ బిల్లు రావడం లేదు ఎంపిడిఓ కార్యాలయం వద్దకు వెళ్ళి అడగండి అని తెలపడం వల్లన ప్రజలు రోజు ఎంపిడిఓ కార్యలయం చుట్టు తిరిగిన గాని ప్రస్తుతం మాకు ఏడిట్ చేసే అవకాశం లేదు అని ఆప్షన్ వచ్చేదాక మేము చేసేది ఏం వుండది అని తెలపడం జరుగుతుందని దీని వల్ల నిరుపేద ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు కానుక కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఎటువంటి నియమ నిబంధనలు లేకుండా అర్హత వున్న ప్రతి నిరుపేద కుటుంబానికి అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ బండారి మహేష్ సీనియర్ నాయకులు ఉప్పల మధుసుదన్ పెండ్యాల శ్రీనివాస్ మండల ప్రధానకార్యదర్శి రామగిరి నవీన్ కూమర్ మండల ఉపాధ్యక్షులు అరవింద్ మండల నాయకులు కాశమైన స్వామి వడ్ల బిక్షపతి నాయకులు సత్యం మహెష్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నడం జరిగింది.

## చందుర్తిలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**చందుర్తి మండల్, జూన్ 19 (మన వార్త ప్రతినిధి ముఖేష్):**
చందుర్తి కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తారని.. అలాగే ఆగస్టు 15వ తేదీన రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని అన్నారు. ఇటి కార్యక్రమంలో చందుర్తి మండల జెడ్పిటిసి నాగం కుమార్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు చింతపంంటి రామస్వామి బుట్టే ప్రభాకర్ దారం రామచంద్రం పులి సత్యం పులి నారాయణ భీమరాజు కనకరాజు ఈ సరి శ్రీనివాస్ చంటి ప్రసాద్ మరియు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## వంగ రామకృష్ణ అధ్వరంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**ఇల్లందకుంట జూన్ 19 ( మన వార్త ప్రతినిధి దేవేందర్ )**
ఇల్లందకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు వంగ రామకృష్ణ ఆధ్వర్యంలో ఏఐసీసీ మాజీ అధ్యక్షులు పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ జన్మదినన్ని పురస్కరించుకొని ఇల్లందకుంట మండల కేంద్రంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో వారి పేరు మీద పూజ అర్చన కార్యక్రమం నిర్వహించి వారు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతున్ని ప్రార్థించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగ రామకృష్ణ మాట్లాడుతూ రాహుల్ గాంధీ భారత దేశ ప్రజల కోసం భారత్ జోడో భారత్ జోడో న్యాయ యాత్రతో కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు మణిపూర్ నుండి మహారాష్ట్ర వరకు భారతదేశ ప్రజలను నేరుగా కలుసుకొని దేశంలో నెలకొని ఉన్న ఆర్థిక సామాజిక అసమానతులను అనిచ్ఛితిని తొలగించేందుకు తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పాదయాత్రను చేశారు ఈ దేశం కోసం ప్రశ్నించే గొంతుకగా మారారు బడుగు బలహీన వర్గాలకు సామాజిక న్యాయం ఆర్థిక సమానతలు మహిళల నిరుద్యోగుల యువత పక్షాన పోరాడే నాయకుడు బావి భారత ప్రధాని రాహుల్ గాంధీ గారు మాత్రమే విద్యార్థుల నీట్ పరీక్ష అవకతవకలపై పోరాడే గొంతుక గా మారారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మాత్రమే ప్రజలందరికీ సామాజిక న్యాయం జరుగుతుందని అన్నారు ఇల్లందకుంట మండలం కాంగ్రెస్ పక్షాన రాహుల్ గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఐ వై సీ నాయకులు మరియు ఎన్ ఎస్ యు ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు




**గంభీరావుపేట జూన్ 19 మన వార్తా ప్రతినిధి**
గంభీరావుపేట మండల కేంద్రంలోని తెలంగాణ స్థూపం వద్ద రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు హమీద్ మాట్లాడుతూభారత్ జోడో యాత్ర లో భాగంగా కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు రాహుల్ గాంధీ గారు ప్రజల సమస్యల్ని తెలుసుకుంటు దేశ ప్రజలందరికి కాంగ్రెస్ పార్టీ అండగా ఎప్పుడూ ఉంటుంది అని భరోసా ఇచ్చి మనోధైర్యం ఏర్పరిచారు, ప్రజల పక్షాన నిలబడి ప్రధాన ప్రతిపక్షగా మనకోసం ఇ దేశం కోసం ఉద్యమిస్తున్నారు మన ప్రియతమ నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. ఇట్టి కారిక్రమానికి విచ్చేసిన పర్శహన్మండ్లు, యుండి హమీద్,పాపగారి రాజు, %వీూజ% పర్శరాములు కొక్కురాజం ప్రభాకర్ జంగం రాజులు ,మాజి సర్పంచ్ అక్కపెల్లి బాలయ్య వెశాల వెంకటి, ప్రధాన కార్యదర్శి రామచెంద్రారెడ్డి జోగు రమేశ్, శేఖర్,గుడికాడి రాజు ,%హాస% నుస్రతుల్ల హుస్సేన్, %వీణ% రఫి, సోషల్ మీడియా గౌరీ శంకర్, లతొ పాటు గంభీరావుపేట మండల పరిసర గ్రామాల కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు వివిధ కుల సంఘాల ప్రతినిధులు గ్రామ పెద్దలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు,

## తాటి చెట్లు తొలగించిన వ్యక్తిపై చర్య తీసుకుకోవాలి..



**జమ్మికుంట, జూన్ 19( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామంలో సొప్పరి తిరుపతి అనే వ్యక్తి తన భూమిలో ఉన్న 80 తాటి చెట్లను అర్ధరాత్రి కొందరు వ్యక్తులతో కలిసి వచ్చి అనుమతి లేకుండా తొలగించి గీతా కార్మికుల పొట్టమీద కొట్టారని విలాసాగర్ గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు సిరిసేటి ఓదెల గౌడ్ అన్నారు. బుధవారం విలాసాగర్ గ్రామంలో తాటి చెట్లు తీసివేసిన తాటివనం సందర్శించి చలించిన ఓదెల గౌడ్ మీడియాతో మాట్లాడుతూ తాటిచెట్లనే నమ్ముకొని జీవనోపాధి పొందుతున్న గీతా కార్మికులు బోరున విలపించారు. చెట్లు తీసివేసిన సొప్పరి తిరుపతి పై ఆబ్కారీ శాఖ అధికారులు చట్టపరమైన చర్య తీసుకోవాలని గీతా కార్మికులు ముక్త కంఠంతో డిమాండ్ చేశారు..సి.ఐ స్పందిస్తు తప్పకుండా తిరుపతి పై శాఖ పరమైన కటిన చర్యలు తీసుకుంటామని గౌడ సంఘము నాయకులకు గీతా కార్మికులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ గౌడ సంఘము అధ్యక్షులు సిరిసెటి ఓదెలు గౌడ్ ఉపాధ్యక్షులు ముంజాల చెంద్రయ్య గౌడ్, నాయకులు అరెల్లి రవిగౌడ్, అరెల్లి అశోక్ గౌడ్, ముంజాల సదయ్యగౌడ్, ముంజాల శ్రీనివాస్ గౌడ్, గోపగోని రాజయ్య గౌడ్, ముంజాల రవిగౌడ్ గీతా కార్మికులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ లో రాహూల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు..



**జమ్మికుంట, జూన్ 19( మన వార్త ప్రతినిధి):**
కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ కేక్ కటింగ్ చేశారు.హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళా నాయకురాలు పటాసులు కాల్చి సంబరాలుచేసుకున్నారు. హుజురాబాద్ చౌరస్తాలో 53 కేజీల భారీ కేక్ ను వోడితల ప్రణవ్ కటింగ్ చేసి కాంగ్రెస్ నాయకులకు తినిపించారు..అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం అయిన మహిళలకు వోడి తల ప్రణవ్ కాంగ్రెస్ నాయకుల తో కలిసి బ్రేడ్ పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో కల్పిస్తున్న వసతులు, ఆస్పత్రి వైద్య సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకొన్నారు.ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## విద్యావ్యాప్తికి కృషి చేస్తున్న లిటిల్ ఫ్లవర్ యాజమాన్యం




**మంచిర్యాల్ జూన్ 19 (మన వార్త ప్రతినిధి)**
జిల్లాలో విద్యావాప్తికి విశేషంగా కృషి చేస్తున్న లిటిల్ ఫ్లవర్ పాఠశాల యాజమాన్యం సేవలు ప్రశంసనీయమని జిల్లా పరిషత్ చైర్పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి ఓదెలు మాజీ ప్రభుత్వ విప్పు నల్లాల ఓదెలు లు పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో విద్యార్థుల కు ఉపయోగపడే ఇంట్రాక్టివ్ ఫ్యానల్స్ ప్రారంభోత్సవానికి వారు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 26 సంవత్సరాల క్రితం ఎన్నో వ్యయ ప్రయోసాలకు ఓర్చి పాఠశాలను ప్రారంభించారని అంచలంచలుగా ఎదిగి అగ్రగామి విద్యాసంస్థగా నెలకొల్పారన్నారు. పట్టుదలతో పని చేస్తే ఫలితాలు అద్భుతంగా ఉంటాయి అనడానికి లిటిల్ ఫ్లవర్ పాఠశాల నిర్వాహకులు సిద్దయ్య రామసిద్దయ్యలు ఒక ఉదాహరణ మాత్రమేనని చెప్పారు. కార్పొరేటు విద్యాసంస్థలకు దీటుగా అన్ని వసతులు కల్పించి విద్యార్థుల మేధాశక్తికి కృషి చేస్తున్నారని చెప్పారు. ఈ పాఠశాల ఈ స్థాయికి ఎదగడానికి నిర్వాహకుల పనితీరు ఒక కారణమైతే ఉపాధ్యాయుల విద్యా బోధన విద్యార్థుల ఉత్తమ ఫలితాలు మరో కారణమని తెలిపారు. గత రెండున్నర దశాబ్దాలుగా పాఠశాల ఫలితాల్లో ముందు నిలవడం మామూలు విషయం కాదని కేవలం యాజమాన్యం ప్రత్యేక దృష్టి వల్లనే సాధ్యమవుతుందని చెప్పారు. జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు సిరాజ్ ఉర్రహ్మాన్ మాట్లాడుతూ క్రమశిక్షణకు పట్టుదలకు ఈ పాఠశాల పెట్టింది పేరని చెప్పారు.

## రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న తాండా కనకయ్య గౌడ్



**గజ్వేల్ జూన్ 19 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో బుదవారం రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా నిర్వహించిన రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మర్కుక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తండా కనకయ్య గౌడ్ మాట్లాడుతూ ఏఐసిసి మాజీ అధ్యక్షుడు కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆదేశానుసారం గజ్వేల్ లో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ప్రభుత్వ దావాఖానాలో పండ్లు పంపిణీ చేసి ఇందిరాపార్క్ చౌరస్తా వద్ద కేకు కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమంలో పాల్గొన్న మర్కుక్ మండల కాంగ్రెస్ శ్రేణులకు ధన్యవాదాలు తెలిపార ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేశం గౌడ్, కాంగ్రెస్ నాయకులు నర్సింలు, గోవర్ధన్ రెడ్డి,తిరుపతి రెడ్డి,ప్రవీణ్, స్వామి,నర్సింలు, నారం రెడ్డి,కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడీ టీచర్లకు శిక్షణా తరగతులు..



**జమ్మికుంట, జూన్ 19( మన వార్త ప్రతినిధి):**
కరీంనగర్ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, ఐ సి డి ఎస్ హుజురాబాద్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ప్రీ స్కూల్ నేషనల్ కర్కులం ఫ్రేమ్ వర్క్ ఫౌండేషన్ స్టేజ్ (%చీజఖీ-ఖీూ%) పైన ట్రైనింగ్ కార్యక్రమం జమ్మికుంట పట్టణంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో జరిగింది.ఈ కార్యక్రమం కు ప్రాజెక్ట్ సంక్షేమ అధికారిని అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు వెంకటేశ్వర్లు మరియు ప్రశాంతి హాజరయ్యారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రీస్కూల్ యొక్క ఆవశ్యకత గురించి మరియు వారి యొక్క శాఖ బాధ్యత గురించి తెలియజేశారు. కమిషనరేట్ లో శిక్షణ పొందిన ప్రత్యేక శిక్షకుల ద్వారా మొదటి బ్యాచ్ కి ఎంపిక చేసిన అంగన్వాడి టీచర్లకు మరియు పోషణ అభియాన్ సిబ్బందికి అంగన్వాడి స్కూలులో అభ్యసించే పిల్లల యొక్క వివరాలను మరియు ఎలాంటి లోపం లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను, ప్రీ స్కూల్ కి సంబంధించిన కొత్త అవలంబనను అభ్యాసనముల పద్ధతులను,




మరియు విధానాలపైన మూడు రోజుల శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట ఏపిఎం శ్రీనివాస్, ఇల్లందకుంట ఏపిఎం రమాదేవి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు తిరుమల, రమ, పద్మ, శిరీష, శశి కిరణ్మయి, పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ ఇరుసం నాగరాజు , జిల్లా ఐటీ కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ , బ్లాక్ కోఆర్డినేటర్ నాగరాజు మరియు అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## రైల్వే ఉద్యోగులకు ప్రత్యేక వైద్యశిబిరం..



**జమ్మికుంట, జూన్ 19( మన వార్త ప్రతినిధి)**
జమ్మికుంట రైల్వే స్టేషన్ లో డివిజనల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎన్.హరిబాబు ఆధ్వర్యంలో రైల్వే ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులకు బుధవారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి విశేష స్పందన లభించింది. డయాబెటిస్, గుండె పరీక్షలు ఈసీజీ, వివిధ జబ్బులకు సంబందించిన వైద్య పరీక్షలు నిర్వహించి వాటికి సంబంధించిన మందులు పంపిణీ చేశారు.డివిజనల్ విద్యాధికారి హరిబాబుతో పాటు ఫార్మసిస్ట్ సిహెచ్ తిరుపతి, నర్సింగ్ స్టాఫ్ గాయత్రి ,రేణుక ల్యాబ్ సూపరింటెండెంట్ గోపీనాథ్, రాజు ప్రసాద్, జీ రుపావతి తో కూడిన వైద్య బృంద సభ్యులు ఉద్యోగులకు మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎండి ఖాదర్ ఖాన్, వెంకటస్వామి, మొయినుద్దీన్, ఎస్ రాజయ్య, బి సమ్మయ్య, డి సారంగపాణి, మొగిలి, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాల మోత- తల్లిదండ్రులకు ఫీజుల వాత..




**కరీంనగర్, జూన్ 19( మన వార్త ప్రతినిధి):**
ప్రస్తుత విద్యా వ్యవస్థలో విద్యార్థులకు పుస్తకాల మోత తల్లిదండ్రులకు ఫీజులవాత లాగా తయారయిందని బిసి సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ అన్నారు. ఇదే విషయమై వారు జిల్లా అధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాజమల్లు రాజు వివరిస్తూప్రభుత్వ నిబంధనలను జీవోలను పెడచెవిన పెడుతూ ప్రైవేటు విద్యాసంస్థలు నిర్లక్ష్య వైఖరితో విద్యార్థులను తల్లిదండ్రులను తీరని నష్టానికి గురి చేస్తున్నాయి.ప్రైవేట్ విద్యా సంస్థలు విద్యాశాఖ ఆదేశాల మేరకు విద్యా కమిటీ సమక్షంలో ఫీజులను నిర్ణయించాలి తప్ప, లాభార్జనే ధ్యేయంగా, వారి ఇష్టారాజ్యంగా ఫీజులు నిర్ణయించుకొని తల్లిదండ్రుల పాలిట శాపంగా మారాయన్నారు. ప్రైవేట్ విధ్యా సంస్థలు ప్రభుత్వ అనుమతి లేకుండా పెద్ద పెద్ద అక్షరాలతో రంగురంగుల డిజైన్లతో మైమరచిపోయే అబద్ధాలతో సీబీఎస్ఈ, ఐఐటి, మెడికల్, ఫౌండేషన్ కరికులం అంటూ ప్రచారాలు నిర్వహిస్తూ విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను ఆకర్షింపజేస్తూ వారి పాఠశాలలో చేర్చుకొని కనీస ప్రమాణాలు పాటించకుండా అర్హత లేని సిబ్బందిచే బోధిస్తూ నాణ్యతలేని విద్యను విద్యార్థులకు అందిస్తూ విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారు.,మార్కెట్లో 500 నుంచి 1000 రూపాయలు విలువచేసే పాఠ్యపుస్తకాలను 5000ల నుంచి 10000ల వరకు అమ్ముతూ ఆ పాఠ్య పుస్తకాలను విద్యార్థులకు అంటగట్టేందుకు సిద్ధమైన ప్రైవేటు విద్యాసంస్థలు బుక్ స్టాల్ లతో లోపాయికారి ఒప్పందం,కాలం చెల్లిన పాఠశాల వ్యాన్లను ఉపయోగిస్తూ అనుభవం లేని డ్రైవర్లను నియమించి ఆ వ్యాన్లలో పరిమితికి మించి విద్యార్థులను తరలిస్తూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని తెలిపారు.వెంటనే ప్రభుత్వం నిబంధనలకు వ్యతిరేకంగా నడుపుతున్నటువంటి ప్రైవేటు పాఠశాలల మీద చర్యలు తీసుకోకపోతే తదుపరి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు రాచమల్ల రాజు దొగ్గలి శ్రీధర్ తెలిపారు.

# సర్దైన చేతిలో పడ్డ మాస్ బచ్చన్



**మన వార్త** మాస్ మహారాజాకు ధమాకా తర్వాత మళ్ళీ ఆ రేంజ్ బ్లాక్ బస్టర్ పడలేదు. వాల్తేరు వీరయ్య ఉన్నప్పటికీ అది చిరంజీవి సినిమా కాబట్టి పూర్తి క్రెడిట్ దక్కలేదు. రావణాసుర, టైగర్ నాగేశ్వరరావు, ఈగల్ ఇలా వరసగా యాక్షన్ జానర్ లో చేసిన ప్రయోగాలు వికటించిన ఫలితాలిచ్చాయి. అందుకే ఈసారి రవితేజ రిస్క్ చేయకుండా మిరపకాయ్ దర్శకుడికి ఎస్ చెప్పాడు. ఆరేళ్ళ క్రితం 2018లో వచ్చిన బాలీవుడ్ హిట్ మూవీ రైడ్ రీమేక్ గా రూపొందుతున్న మిస్టర్ బచ్చన్ మీద తొలుత అనుమానాలుండేవి. ఆ కథ మనకు నప్పుతుందానే సందేహం ఇండస్ట్రీ వర్గాలతో పాటు ప్రేక్షకుల్లోనూ కలిగింది. నిన్న వచ్చిన మిస్టర్ బచ్చన్ షో రీల్ ఆ సందేహాలను దాదాపుగా తీర్చేసింది. ఒక్క డైలాగు లేకుండా కేవలం యాక్షన్ సీన్లతో కట్ చేసిన ఒక్క నిమిషం వీడియో అభిమానులకు తెగ నచ్చేసింది. నిజానికి రైడ్ రెగ్యులర్ కమర్షియల్ సబ్జెక్టు కాదు. బాగా డబ్బున్న ఒక పెద్ద మనిషి ఇంటికి హీరో ఇన్కమ్ టాక్స్ రైడింగ్ కు వెళ్తే అతను తన మనుషులను, పలుకుబడిని అడ్డం పెట్టుకుని తీవ్ర ఆటంకాలు సృష్టిస్తాడు. అయినా సరే పట్టువదలకుండా కోట్ల రూపాయల దొంగ సొమ్ముని, అవినీతిని హీరో బయటపెడతాడు. స్క్రీన్ ప్లే హైలైట్ గా నిలిచే రైడ్ లో ఆర్టిస్టులు తక్కువగా ఉంటారు. గబ్బర్ సింగ్, గద్దలకొండ గణేష్ లాంటి రీమేకులను ఒరిజినల్ కథను మాత్రమే తీసుకుని తనదైన ట్రీట్ మెంట్ ఇచ్చిన దర్శకుడు హరీష్ శంకర్ మిస్టర్ బచ్చన్ కు సైతం అదే సూత్రాన్ని ఫాలో అయినట్టు కనిపిస్తోంది. ముఖ్యంగా విలన్ సౌరభ్ శుక్లా స్థానంలో జగపతిబాబుని ఎంచుకోవడం బాగా పేలేలా ఉంది.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ప్రణవ్ బాబు..



**వీణవంక, జూన్ 19( మన వార్త ప్రతినిధి):**
కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంఛార్జి ప్రణవ్ బాబు నియోజకవర్గంలో పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు.రాహుల్ గాంధీ జన్మదిన సందర్బంగా పలు మండలాల్లో ఏర్పాటు చేసిన పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్నారు.అనంతరం లక్ష్మక్కపల్లి గ్రామంలోని దాసరపు సమ్మయ్య-అరుణ కూతురు మమత-రాజ్ కుమార్ పెళ్ళికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుదాస్,గంగాడి తిరుపతిరెడ్డి,మద్దుల ప్రశాంత్ పటేల్,సాహెబ్ హుస్సేన్,సునీల్ పోతరవేన సతీష్,ఇస్సాక్,గెల్లు శ్రీనివాస్,కొండల్ రెడ్డి,జైపాల్ రెడ్డి,వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ను దర్శించుకున్న కేంద్ర హోమ్ సహాయక మంత్రి బండి సంజయ్



**వేములవాడ, జూన్ 19 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కేంద్ర హోమ్ సహాయక మంత్రి గా నియామకం కాబడి మొదటి సారి రాజన్న ను దర్శించుకునేందుకు విచ్చేసిన సందర్భంగా రాజన్న అలయా ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షుడు సీరిగిరి శ్రీరాములు మరియు ఎడ్ల శివ శాలువతో సత్కరించి అభినందించారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ అయిన కూనంనేని సాంబశివరావు..



**కొత్తగూడెం, జూన్19( మన వార్త ప్రతినిధి )**
కొత్తగూడెం కూనంనేని సాంబశివరావు బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోభేటీ అయ్యారు. రాష్ట్ర సచివాలయంలో గంటపాటు జరిగిన చర్చల్లో కొత్తగూడెం నియోజకవర్గానికి సంబందించిన ప్రధాన సమస్యలను కూనంనేని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కూనంనేని ప్రతిపాదించిన పలు అంశాలపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందిస్తూ స్పష్టమైన హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలిపారు. కొత్తగూడెం, పాల్వంచను కలుపుతూ మున్సిపల్ కార్పొరేషనుగా ఏర్పాటు చేయాలనే కూనంనేని ప్రతిపాదనను ముఖ్యమంత్రి సుముఖత వ్యక్తం చేశారు. ఇందుకు సంబందించిన ప్రక్రియను త్వరలో చేపడతామని సీఎం తెలిపినట్లు కూనంనేని తెలిపారు. అదేవిధంగా కేటీపీఎస్ తొలిగంచబడిన ఏ బి సివిద్యుత్ స్టేషన్ల స్థలంలో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను నెలకొల్పేందుకు ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు కూనంనేని తెలిపారు. జిల్లా రైతాంగ సాగునీరు అవసరాలు తీర్చేందుకు సీతారామ ప్రాజెక్టు డిజైన్ మార్చేందుకుముఖ్యమంత్రి సుముఖత వ్యక్తం చేశారని, అదేవిధంగా పాల్వంచ, కొత్తగూడెం ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న రెవిన్యూ సమస్యలు పరిష్కరించే చర్యలు తీసుకుంటామని తెలిపారని, ప్రధానంగా పాల్వంచలోని 444, 817, 999, 727 తదితర సర్వే నంబర్లలో నెలకొన్న రెవిన్యూ సమస్యలకు శాశ్వత పరిస్కారం చూపుతానని సీఎం హామీ ఇచ్చారని, పాల్వంచ కొత్తగూడెం బైపాస్ రోడ్డు, నియోజకవర్గంలోని ప్రధాన రహదారుల నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులకు ప్రాధాన్యతనిస్తూ నిధులు మంజూరు చేయిస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. కొత్తగూడెం జిల్లా ప్రధాన ఆస్పత్రికి రోగుల సంఖ్య పెరుగుతున్న దృష్ట్యా మరో పది డయాలసిస్ యంత్రాల ఏర్పాటుకు అదేవిధంగా కొత్తగూడెం పట్టణ ఇండ్ల స్థలాల క్రమబద్ధీకరణ జీవో 76నుపునరుద్ధరించి త్వరితగతిన యజమానులకు పట్టాలు జారీ అయ్యేవిదంగా ఆదేశాలు జారీ చేస్తానని సీఎం హామీ ఇచ్చారని కూనంనేని తెలిపారు. ఇప్పటికే వివిధ పథకాలక్రింద సుమారు రూ.12కోట్ల వ్యయంతో అంతర్గ రోడ్లు, డ్రైన్లు పూర్తి కావస్తుండగా ఇటీవలే పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిలో ఐదు యూనిట్లతో కూడిన డియలసీస్ కేంద్రాన్ని కూనంనేని సాధించారు గెలిసిన ఆరునెల్లలోనే నియోజకవర్గ ప్రజలకు గెలుపు ఫలాలు అందుతుండటంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు అన్నారు.

# కెజిఎఫ్ హీరో లండన్ దుకాణం



**మన వార్త** కజిఎఫ్ బ్లాక్ బస్టర్ తర్వాత విపరీతమైన గ్యాప్ తీసుకున్న హీరో యష్ ప్రస్తుతం టాక్సిక్ చేస్తున్న సంగతి తెలిసిందే. గీతూ మోహన్ దాస్ దర్శకత్వం వహిస్తున్న ఈ గ్యాంగ్ స్టార్ డ్రామా షూటింగ్ ముప్పాతిక శాతం లండన్ లో తీయబోతున్నారు.మొత్తం 200 రోజుల షెడ్యూల్స్ లో 150 రోజులు అక్కడే ప్లాన్ చేసినట్టు సమాచారం. యష్ తో పాటు సోదరిగా నటిస్తున్న నయనతార ఇందులో భాగం పంచుకుంటోందని తెలిసింది. గోవా మాదకద్రవ్యాల నేపథ్యంలో చాలా ఇంటెన్స్ డ్రామాగా రూపొందుతున్న టాక్సిక్ లో హీరోయిన్ గా కియారా అద్వానీ చేస్తోంది కానీ యూనిట్ ఇంకా అఫీషియల్ గా ప్రకటించలేదు. ఇంత సుదీర్ఘమైన లండన్ దుకాణం అంటే ఇదేదో ఆషామాషీ వ్యవహారంలా లేదు. ఇన్ సైడ్ టాక్ ప్రకారం ప్రమాదరకమైన డ్రగ్స్ తో వ్యాపారం చేసే ముఠాతో యష్, నయన్ లు సంయుక్తంగా చేసే పోరాటం ఆధారంగా గీతూ మోహన్ దాస్ డిఫరెంట్ ట్రీట్ మెంట్ తో దీన్ని తెరకెక్కిస్తున్నారట. దీని కోసమే యష్ ప్రత్యేకంగా గన్ షూటింగ్ నేర్చుకోవడానికి వర్క్ షాప్ లో పాల్గొన్నాడు. కెజిఎఫ్ ని మించిన యాక్షన్ విజువల్స్ ఇందులో పొందుపరుస్తారట. కమర్షియల్ సినిమా హ్యాండిల్ చేసిన అనుభవం లేని గీతూచెప్పిన నెరేషన్ విని నిర్ణయం తీసుకోవడానికి యష్ ఏడాదికి పైగా టైం తీసుకున్నాడు. వచ్చే ఏడాది ఏప్రిల్ విడుదలని లక్ష్యంగా పెట్టుకున్న టాక్సిక్ ఎట్టి పరిస్థితుల్లో వాయిదా లేకుండా చూడాలని యూనిట్ ప్రయత్నిస్తోంది కానీ పూర్తయితే తప్ప ప్యాన్ ఇండియా సినిమాలు ఇచ్చిన మాట మీద ఉంటాయో లేదో చెప్పలేని పరిస్థితులు నెలకొన్నాయి. విలన్ ఇతర క్యాస్టింగ్ కి సంబంధించి వివరాలను టీమ్ చాలా గుట్టుగా ఉంచుతోంది.

# కల్కి లెక్క తేలిపోయింది





ఇండియాస్ బిగ్గెస్ట్ మూవీ కల్కి 2898 ఏడీ విడుదలకు ఇంకో వారం రోజులే మిగిలున్నాయి. ఇప్పటిదాకా ఇండియన్ ఫిలిం హిస్టరీలోనే లేని విధంగా రూ.600 కోట్లకు పైగా బడ్జెట్లో తెరకెక్కిన ఈ చిత్రం ఈ నెల 27న ప్రేక్షకుల ముందుకు రానున్న సంగతి తెలిసిందే. కొన్ని రోజుల కిందటే ఈ చిత్రానికి ఫస్ట్ కాపీ రెడీ అయిపోయింది.మంగళవారం నాడు కల్కికి సెన్సార్ తంతు కూడా పూర్తవడం విశేషం. ఈ చిత్రానికి అనుకున్నట్లే యు-ఎ సర్టిఫికెట్ వచ్చింది. అంటే పెద్దలే కాక వారి పర్యవేక్షణలో పిల్లలూ సినిమా చూడొచ్చన్నమాట. ఈ సినిమా ప్రోమోలు చూస్తే పిల్లలు సినిమా పట్ల బాగానే ఆకర్షితులవుతారని చెప్పొచ్చు. ఇక కల్కి రన్ టైం ఎంత అన్నది కూడా సెన్సార్ సర్టిఫికేషన్‌తో పాటే వెల్లడైంది. 2 గంటల 55 నిమిషాల పెద్ద నిడివితో కల్కి విడుదల కాబోతోంది. ఈ తరహా ఎపిక్ మూవీస్ ఎక్కువ రన్ టైంతోనే రిలీజవుతాయన్న అంచనా ఉంటుంది. బాహుబలి, రంగస్థలం, ఆర్‌ఆర్‌ఆర్ లాంటి మెగా మూవీస్ పెద్ద రన్ టైంతోనే ఘనవిజయాన్నందుకున్నాయి. కాబట్టి ఎక్కువ నిడివి అన్నది సమస్యే కాదు.కల్కి లాంటి విజువల్ వండర్స్‌కు ప్రేక్షకులు ఎక్కువ సమయం థియేటర్లలో గడపడానికే ఆసక్తి చూపిస్తారు. ఇండియాలో సినిమా గురువారం రిలీజ్ కానున్న నేపథ్యంలో లాంగ్ వీకెండ్లో వసూళ్ల మోత మోగుతుందని అంచనా వేస్తున్నారు. ఒక రోజు ముందు యుఎస్ సహా పలు దేశాల్లో ప్రిమియర్స్ పడబోతున్నాయి. యుఎస్‌లో ఇప్పటికే ఈ చిత్రం ప్రి సేల్స్ ద్వారా రికార్డు స్థాయిలో 2 మిలియన్ డాలర్లకు పైగా వసూళ్లు రాబట్టింది.

# సూపర్ 8లో భారత్‌కు టైట్ షెడ్యూల్..




ఐసీసీ 2024 టీ20 ప్రపంచకప్‌లో టీమ్ ఇండియా గ్రూప్ దశ మ్యాచులు ముగిశాయి. గ్రూప్-ఏలో మూడు విజయాలు సహా ఓ మ్యాచ్ రద్దు కావటంతో ఏడు పాయింట్లతో భారత్ అగ్రస్థానంలో నిలిచింది.ఓటమెరుగని రికార్డుతో సూపర్8కు చేరుకుంది. గ్రూప్ దశలో మ్యాచ్‌కు మధ్య విరామం దక్కించుకున్న రోహిత్‌సేనకు సూపర్8లో అటువంటి అవకాశం లేకుండా పోయింది. సెమీఫైనల్లో చోటు సాధించేందుకు కీలక సూపర్8లో ఆడాల్సిన మూడు మ్యాచులను ఏకంగా ఐదు రోజుల వ్యవధిలోనే ఆడాల్సి ఉంది. ఈ మేరకు భారత్‌కు కఠిన షెడ్యూల్ ఎదురైంది. మూడు మ్యాచ్ లకు మధ్య విరామం అతి తక్కువగా ఉండటంతో నాకౌట్ మ్యాచులకు పేసర్ల ఫిట్‌నెస్‌పై ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం కనిపిస్తోంది!.సూపర్8లో భారత్ గ్రూప్-1లో నిలిచింది. ఇదే గ్రూప్‌లో అఫ్గనిస్థాన్, బంగ్లాదేశ్ సహా ఆస్ట్రేలియా సైతం చోటుచేసుకుంది. సూపర్8లో భారత్ తొలుత అఫ్గనిస్థాన్‌తో తలపడనుంది. ఆ తర్వాత బంగ్లాదేశ్, ఆస్ట్రేలియాలతో తాడోపేడో తేల్చుకోనుంది. కీలక సూపర్8 కావటంతో ఏ మ్యాచ్‌ను తేలిగ్గా తీసుకునే అవకాశం లేకుండా పోయింది. స్పిన్‌కు అనుకూలించే కరీబియన్ పిచ్‌లపై అఫ్గనిస్థాన్, బంగ్లాదేశ్‌లను ఎదుర్కొవాల్సి రావటం టీమ్ ఇండియాకు సవాల్‌తో కూడకున్నదే. గురువారం బ్రిడ్జ్‌టౌన్ వేదికగా (జూన్ 20) అఫ్గనిస్థాన్‌తో , శనివారం (జూన్ 22) నార్త్‌సౌండ్ వేదికగా బంగ్లాదేశ్, సోమవారం (జూన్ 24) గ్రాస్‌ఐలెట్ వేదికగా ఆస్ట్రేలియాతో భారత్ తలపడనుంది. సూపర్ 8 మ్యాచుల కోసం టీమ్ ఇండియా ఇప్పటికే అమెరికా నుంచి కరీబియన్ దీవులకు చేరుకుంది.

# సంచలన నిర్ణయం తీసుకున్న కేన్ విలియమ్సన్



2024 టీ20 ప్రపంచ కప్ నుంచి టాప్ టీమ్ అయిన న్యూజిలాండ్ ఎవరూ ఊహించని విధంగా ఎలిమినేట్ అయింది. గత సీజన్లో ఫైనల్ వరకు వెళ్లి రన్నరప్గా నిలిచిన న్యూజిలాండ్ జట్టు ఈ సీజన్ లో అనుకున్నంత రాణించలేకపోయింది. ప్లేయర్ల పేలవమైన ఫామ్ కి తోడు వర్షం కారణంగా కివీస్ జట్టు ఎలిమినేట్ అయింది. దీనికి భాధ్యతగా కెప్టెన్ విలియమ్సన్ అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. తమ జట్టు ఓటమికి బాధ్యత వహిస్తూ పరిమిత ఓవర్ల ఫార్మాట్ల కెప్టెన్సీ నుంచి తాను తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. అలాగే 2024-25 కాలానికి సంబంధించి న్యూజిలాండ్ సెంట్రల్ కాంట్రాక్టును కూడా కేన్ విలియమ్సన్ వదులుకున్నాడు. కాగా గతంలో ఆయన టెస్ట్ కెప్టెన్సీ బాధ్యతలు కూడా వదులుకున్న సంగతి తెలిసిందే. అయితే సెంట్రల్ కాంట్రాక్ట్ నుంచి వైదొలిగిన విలియమ్సన్ ప్లేయర్ గా ఆడుతాడా లేదా అనే విషయంలో క్లారిటీ రావాల్సి ఉంది.

# టీమిండియాకు బిగ్ షాక్..




టీ20 వరల్డ్‌కప్-2024 గ్రూపు స్టేజిలో అదరగొట్టిన టీమిండియా.. ఇప్పుడు సూపర్-8 పోరుకు సిద్ధమవుతోంది. ఇప్పటికే కరేబియన్ దీవుల్లో అడుగుపెట్టిన భారత జట్టు ప్రాక్టీస్‌ను మొదలు పెట్టింది.లీగ్ స్టేజిలో కనబరిచిన జోరునే సూపర్-8 రౌండ్‌లో కొనసాగించాలని రోహిత్ సేన భావిస్తోంది. సూపర్-8లో భాగంగా భారత్ తమ తొలి మ్యాచ్‌లో జూన్ 20న అఫ్గానిస్తాన్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్‌కు ముందు భారత జట్టుకు ఊహించని షాక్ తగిలింది.టీమిండియా స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ నెట్ ప్రాక్టీస్ గాయపడ్డాడు. త్రోడౌన్స్ స్పెషలిస్ట్ బౌలింగ్‌ను ప్రాక్టీస్ చేస్తుండగా సూర్య చేతికి వేలికి గాయమైంది. బంతి సూర్య కుడి చేతి వేలికి బలంగా తాకినట్లు తెలుస్తోంది. అయితే మ్యాజిక్ స్ప్రే చేసిన తర్వాత సూర్య తిరిగి మళ్లీ ప్రాక్టీస్ మొదలు పెట్టినట్లు స్పోర్ట్‌స్టాక్ తమ నివేదికలో పేర్కొంది. సూర్య గాయం తీవ్రత ఇంకా తెలియాల్సి ఉంది. కాగా సూర్యకుమార్ గాయంపై జట్టు మెనెజ్‌మెంట్ గానీ బీసీసీఐ గానీ ఎటువంటి ప్రకటన చేయలేదు.